జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..

జాతీయ వార్త

తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761



epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com



మంగళవారం | 24-09-2024 శ్రీకాకుళం సంపుటి: 2 సంచిక: 133 పేజీలు: 8 వెల : రూ.7





## సీసీఎస్ పోలీసులపై..

# ఎస్పీ సీరియస్

* రెండు రోజులు కిందట ఆకస్మిక తనిఖీ
* కొందరు సిబ్బంది పనితీరుపై అసహనం
* సిబ్బంది పనితీరుపై నివేదికను తెప్పించుకున్న జిల్లా పోలీస్ బాస్
* చురుకైన వారితో సీసీఎస్ బృందం ఏర్పాటు చేసే యోచన
* పీఎస్‌లో ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న వారికి త్వరలో బదిలీ

శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 23 (వార్త): శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని సెంట్రల్ క్రైం స్టేషన్ (సీసీఎస్) బృందంపై జిల్లా పోలీస్‌బాస్ సీరియస్ అయ్యారని తెలిసింది. ఆదివారం రాత్రి ఏడు గంటలకు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సీసీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటి వరకూ ఎన్ని కేసులు ఇన్వెస్టిగేషన్ చేశారు, తదితర వివరాలపై ఆరా తీశారు. దీనికి సిబ్బంది నుంచి సరైన సమాధానం రాకపోవడంతో అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ప్రస్తుతమున్న సిబ్బందిని మార్చేస్తానని, కొత్త బృందాన్ని ఏర్పాటు చేస్తామని వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. శ్రీకాకుళం జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం పలు పోలీస్‌స్టేషన్ల తనిఖీలో భాగంగా సీసీఎస్‌ను స్టేషన్‌ను కూడా గతంలో సందర్శించారు. అక్కడి పరిస్థితులను చూసి అవాక్కయ్యారట. ఇది పోలీస్‌స్టేషనా.. లేకుంటే పార్కింగ్ స్టేషనా అని సిబ్బందిని నిలదీశారట. మళ్లీ వస్తానని.. పరిస్థితులు మారకపోతే చర్యలు తప్పవని హెచ్చరికలు కూడా చేశారట. ఆదివారం మరోసారి సీసీఎస్ స్టేషన్‌కు వెళ్లినా కొందరు సిబ్బందిలో మార్పు రాకపోవడంతో ఈసారి గట్టిగా మందలించారట. సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు, ఎస్ఐలు, ఒక సీఐ విధులు నిర్వహిస్తున్నారు. శ్రీకాకుళంలోని కలెక్టరేట్‌కు సమీపాన ఈ స్టేషన్ ఉంది. జిల్లా కేంద్రంలో ఉండొచ్చన్న అభిప్రాయంతో ఈ స్టేషన్‌కు కొందరు సిబ్బంది లాబీయింగ్ చేసుకుని బదిలీపై వచ్చారు. సీసీఎస్‌లో పనిచేస్తున్న కొందరు సిబ్బంది నేర పరిశోధన కన్నా సొంత పనులకే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. దీని ప్రభావం నేర పరిశోధనపై పడుతోంది. చాలా వరకూ కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయట. జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది కొరత ఉంది. చాలా మంది పోలీసులు సి నెంబరు పేరిట జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో తిష్ట వేశారు. జిల్లాలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పోలీస్‌బాస్ తొలుత సీఐలు, డీఎస్పీలకు సీ నెంబర్లను జిల్లా కేంద్రానికి పంపించొద్దని ఉత్తర్వులు కూడా జారీ చేసిన విషయం తెలిసిందే. జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు సిబ్బంది ఎంతెంత మంది ఉన్నారన్న దానిపై సంబంధిత అధికారుల నుంచి జాబితాను తెప్పించుకున్నట్టు తెలిసింది. వారందరిని పోలీస్‌స్టేషన్లకు బదిలీ చేయనున్నట్టు సమాచారం. అలాగే పోలీస్‌స్టేషన్లలో ఐదేళ్ల పాటు పనిచేసిన వారికి బదిలీ చేయనున్నారట. అలాగే జిల్లాలో క్రైం బ్రాంచ్ ముఖ్యమైన శాఖ. ఆ శాఖలో కొందరు సక్రమంగా పనిచేయడం లేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. అలాగే జనరల్ కానిస్టేబుల్, కలెక్షన్ పోలీసులపై కూడా మొత్తం నివేదికను ఎస్పీ తెప్పించుకున్నట్టు సమాచారం. త్వరలో వారందరిపై బదిలీ వేటు పడే అవకాశం కూడా లేకపోలేదని పోలీసులు గుసగుసలాడుతున్నారు. ఇకపై ముఖ్యమైన శాఖల్లో యువకులకు ప్రాధాన్యమివ్వనున్నట్టు తెలిసింది.

### గత సీసీఎస్ బృందం పనితీరు భేష్

గతంలో సీసీఎస్ బృందంలో 15 మంది చురుకైన వారు ఉండేవారు. వారు ఎటువంటి కేసునైనా సమష్టిగా ఛేదించేవారు. జిల్లాలో ఎక్కడ క్రైం జరిగినా ముందుగా ఈ బ్యాచ్‌లోని సభ్యులు అక్కడికి వెళ్లి ఇన్వెస్టిగేషన్ చేయడంలో , సమాచార సేకరణలో ముందుండేవారు. ఈ బృందం పలుమార్లు అవార్డులు, రివార్డులు కూడా అందుకున్నారు. అలాంటి బృందాన్ని గత ఎస్పీ ఉన్న సమయంలో వారికి వివిధ పోలీస్‌స్టేషన్లకు బదిలీ అయింది. దీని ప్రభావం నేర పరిశోధనపై పడిందని ఆ విభాగం అధికారులే చెప్పుకుంటున్నారు. గతంలో సీసీఎస్ బృందంలో ఉన్న తారకేశ్వరరావు (ఎచ్చెర్ల పీఎస్), బషీర్ (కవిటి పీఎస్), విజయ్ (టూ టౌన్ పీఎస్), ఉషా, కిరణ్, నాని, (కాశీబుగ్గ పీఎస్), దుంపల రవి (టెక్కలి పోలీస్ స్టేషన్), సూరిబాబు (ట్రాఫిక్ పోలీస్ స్టేషన్), రాధాకృష్ణ (ఆముదాలవలస పీఎస్), త్రినాథ్ (టూ టౌన్ పీఎస్), సీతారాం (ఇచ్ఛాపురం పీఎస్), పరమేష్ (డీసీఆర్‌బీ), ఉమా (నౌపడ), గోపాల్ (రూరల్ పోలీస్ స్టేషన్), హరీష్ (వన్ టౌన్ పోలీస్ స్టేషన్), హరి (వన్ టౌన్), లక్ష్మణ (జేఆర్ పురం), శ్యాంసుందర్రావు (సిసిఎస్ పోలీస్ స్టేషన్)లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ బృందాన్ని మళ్లీ సీసీఎస్‌కు బదిలీ చేస్తే నేర పరిశోధన వేగవంతం అవుతుందని కొందరు భావిస్తున్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం


## నేడు మందసకు రానున్న కిల్లమ్మ తల్లి



మందస, సెప్టెంబర్ 23(వార్త): ఉద్దానం ప్రాంత ఆరాధ్య దైవం కిల్లమ్మతల్లిని మంగళవారం రాత్రి సమయంలో మందసలోని శ్రీరాజావారి కోటకు భక్తులు తీసుకురానున్నారు. మందస సంస్థానాన్ని రాజులు పరిపాలించే కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న కిల్లమ్మతల్లి పిడిమందస గ్రామం నుంచి మందసకు పొలాల గట్లపై నుంచి వస్తుంది. కిల్లమ్మను తీసుకెళ్లే రోజున పిడిమందసలో ఉత్సవాలను నిర్వహిస్తారు. మందసలో 15రోజుల పాటు పూజలు అందుకుని, అమ్మవారు తిరిగే వెళ్లిపోయే మరుసటి రోజున ఈ ప్రాంతంలో దసరా పండగను జరుపుకుంటారు.

# లడ్డూతో కుటిల రాజకీయాలా?

**-మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**

పాతపట్నం, సెప్టెంబర్ 23(వార్త): కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ మహా ప్రసాదంపై రాజకీయాలు చేయడం మహాపాపమని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సోమవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవిదేశాల్లోని కోట్లాదిమంది స్వామి వారి భక్తులు అమృతంగా స్వీకరిస్తారని, అటువంటి శ్రీవారి లడ్డూ ప్రసాదంపై తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వారి అనుచరులు చేసిన తప్పుడు ఆరోపణలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీశాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ స్వార్థ రాజకీయాల కోసం దేవుడిని వాడుకోవడం చాలా దుర్మార్గమని, ఇంతటి మహా పాపాన్ని ఒడిగట్టుకున్న చంద్రబాబుని ఆ దేవుడు కూడా క్షమించడని అన్నారు. కేవలం పదవీకాంక్షతో 2024 ఎన్నికల ప్రచార సమయంలో రాష్ట్ర ప్రజలకు మాయ మాటలు చెప్పి, అమలుకు సాధ్యం కానీ అబద్ధపు హామీలను ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారాన్ని కైవసం చేసుకుందన్నారు. గద్దెనెక్కి బాధ్యతలు చేపట్టి 100 రోజులైనప్పటికీ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేక ప్రజలను మభ్యపెట్టేందుకు తర్జనభజన పడుతూ ప్రజలకు సరైన సమాధానం చెప్పలేక, తమ వందరోజుల పాలనా వైఫల్యాలను నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే ఇంతటి మహాపచారానికి చంద్రబాబు నాయుడు పాల్పడ్డారన్నారు. చంద్రబాబు తప్పులు చేస్తూ ఎదుటి వారిపై నిందలు వేయడంలో రాజకీయ దిట్ట అని, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం తిరుమలను అప్రతిష్ట పాలు చేయొద్దని హితవు పలికారు. రాష్ట్ర అభివృద్ధి విషయాల్లో దృష్టి పెట్టాలే



గానీ, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసిన ఈ కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వమని ఎద్దేవా చేశారు.

# విప్లవ పోరాటాలకు ఉత్తేజం చంద్రమ్మ






పలాస, సెప్టెంబర్ 23(వార్త): విప్లవ పోరాట యోధురాలు పైల చంద్రమ్మ నాలుగో వర్ధంతి సందర్భంగా సూది కొండ కాలనీలో జరిగిన సభలో ఆమెకు విప్లవ ప్రజా సంఘాలు ఘన నివాళులర్పించాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చంద్రమ్మ పోరాట జీవితం విప్లవ ఉత్తేజమని కొనియాడారు. ఆమె తెగువ, త్యాగం, విప్లవాచరణ మహిళా లోకానికే ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నేత బాలకృష్ణ, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ , ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు రాపాక మాధవరావు, ఇఫ్టూ నాయకులు బర్ల గోపి, పోతనపల్లి మల్లిబాబు హేమక్క, జానకమ్మ, అప్పయ్య, సూదికొండ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

**రట్టిలో..**

**మందస:** భేతాళపురం పంచాయతీ రట్టి గ్రామంలో శ్రీకాకుళం సాయుధ గిరిజన రైతాంగ పోరాట యోధురాలు కామ్రేడ్ పైలా చంద్రమ్మ నాలుగో వర్ధంతి సభ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ చిట్టిపాటి మాట్లాడుతూ ఉద్దానం రైతాంగం సమస్యల పరిష్కారానికి ప్రజలందరూ మళ్లీ పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు. చంద్రక్క త్యాగాలు భవిష్యత్ తరానికి ఆదర్శనీయమన్నారు. వలసల నివారణకు కాలుష్య రహిత పరిశ్రమలు నెలకొల్పాలని కోరారు. ఇఫ్టూ జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామారావు, కె.సోమేశ్వరరావు, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్‌కుమార్, రైతు కూలీ సంఘం నాయకులు మామిడి భీమారావు, వంకల పాపయ్య, బంగ్లా కుమార్, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లి పాలే శ్రేయస్కరం

పలాస, సెప్టెంబర్ 23(వార్త) : పుట్టిన బిడ్డకు తల్లి పాలే శ్రేయస్కరమని, తల్లి పాలు తాగడంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పురుషోత్తపురంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం పోషణ మాసోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం పౌష్టికాహారం పంపిణీ చేస్తోందన్నారు. అనంతరం సీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు పోషక ఆహారాన్ని తినిపించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీవో లావణ్య, సూపర్‌వైజర్ గంగమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త జ్యోతి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# పెదరాజులగుమ్మడలో సమస్యల తిష్ట

వంగర, సెప్టెంబర్ 23(వార్త): పెదరాజులగుమ్మడ గ్రామానికి సంబంధించిన కల్వర్టులు శిథిలమవ్వడంతో ఆ గ్రామంలోకి వెళ్లేందుకు ఇబ్బందులు తప్పడం లేదని ఆ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటి నిర్మాణంలో పూర్తిగా నాణ్యతను పాటించకపోవడంతో వెంటనే పాడయ్యాయని వారు ఆరోపిస్తున్నారు. పొలాల్లోకి వెళ్లే మరో రోడ్డు కూడా పూర్తిగా గోతులమయమైందని వాపోయారు. గ్రామంలోని కాలువలన్నీ పూర్తిగా నిండిపోయి రోడ్లు మీదుగా నీరు నిల్వ ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో భరించలేని వాసన వస్తుండడంతో తాము పడుతున్న ఇబ్బందులు వర్ణాతీతమని తెలిపారు. ఉన్నాయి.

ఇప్పటికైనా ఈ సమస్యలు అధికారులు, పాలకులు పరిష్కరించాలని వారు కోరారు.







## గిరిజన సంక్షేమమే లక్ష్యం

పలాస, సెప్టెంబర్ 23(వార్త): అడవిని నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసులకు తరతరాలుగా అన్యాయం జరుగుతోందని రాష్ట్ర అభ్యుదయ సంఘం గౌరవ అధ్యక్షుడు సవర నారాయణ, ఉపాధ్యక్షుడు గున్నయ్య మాష్టారు ఆవేదన వ్యక్తంచేశారు. గిరిజన సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర అభ్యుదయ సంఘము ఏర్పాటు చేశామన్నారు. కొండలోగాంలో లోగోతో కూడిన బ్యానర్లను ప్రదర్శించారు. గిరిజనులంతా ఏకమై సంఘ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు కూలీ సంఘం కోశాధికారి రమేష్, సవర నరసింహులు, సవర దాసు పాల్గొన్నారు.

## పాఠశాలలో వార్షిక తనిఖీలు



నరసన్నపేట, సెప్టెంబర్ 23(వార్త): చేనులవలస గ్రామ ప్రాథమిక పాఠశాలను సోమవారం మండల విద్యాశాఖ అధికారులు శాంతారావు, దాలినాయుడు తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు తదితరులు పాల్గొన్నారు.


## సముద్ర పరిసరాల్లో స్వచ్ఛతే హీ సేవ



గార, సెప్టెంబర్ 23(వార్త): కె.మత్స్యలేశం(పోర్టు కళింగపట్నం)లోని శ్రీబుద్ధ స్కూల్ విద్యార్థులు సోమవారం సముద్రం పరిసరాలను శుభ్రపరిచారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారికి చిత్రలేఖన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బుడ్డా లలిత, స్కూల్ చైర్మన్ బుడ్డా ఎర్రన్న, పీఈటీ బత్తుల గోవింద్, కుమార్, శ్రీనివాస్, రాజు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ దృష్టికి బారువ రైల్వే స్టేషన్ సమస్యలు

సోంపేట, సెప్టెంబర్ 23, (వార్త): బారువ రైల్వే స్టేషన్ సమస్యలను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి బారువ తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దు కుమార్ తీసుకెళ్లి సత్వరమే స్పందించాలని కోరారు. విశాఖపట్నంలో సోమవారం జరిగిన తూర్పు కోస్తా రైల్వే జోన్ వాల్తేర్ డివిజన్ కమిటీ సమావేశంలో బారువలో రైల్లు హాల్ట్స్ కోసం విన్నవించారు. దీనిపై ఆదివారం కొర్లాం లో జరిగిన సమావేశం లో చర్చించిన అంశాలపై చర్చించారు. దీనిపై రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరానని , రైల్వే సాధన కమిటీతో భువనేశ్వర్‌లో జరిగే మీటింగ్ కూడా సభ్యులు కూడా హాజరు అవుతారని కుమార్ ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్‌కు చెప్పారు. ఈ సమావేశంలో ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ నుంచి 10మంది ఎంపీలు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## దేవీ నవరాత్రి ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

నరసన్నపేట, సెప్టెంబర్ 23(వార్త): నరసన్నపేటలోని జై దుర్గాభవాని టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న దేవీ నవరాత్రి ఉత్సవాలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల టాక్సీ స్టాండ్ వద్ద మండపాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను కొనసాగిస్తున్నామన్నారు. ఈ ఏడాదితో 15వ సారి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు.






## 'మొక్కలు నాటండి'

పోలాకి, సెప్టెంబర్ 23(వార్త): కలుషితం లేని వాతావరణాన్ని పొందేందుకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కోరారు. సోమవారం పోలాకి మండలం గొల్లలవలస పంచాయతీలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించుకో వాల్సిన వలసిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించరూ..!



జలుమూరు, సెప్టెంబర్ 23(వార్త): దివ్యాంగుల సమస్యలపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు ఆ సంఘ నాయకులు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. దీనిపై స్పందించిన ఆయననే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## సారవకోట ఎంపీడీఓ బదిలీ

సారవకోట, సెప్టెంబర్ 23(వార్త): సారవకోట ఎంపీడీవో రాంబాబు విజయ నగరం జిల్లాకు సోమవారం బదిలీ అయ్యారు. గత ఏడాది ఇదే నెలలో ఈయన పదోన్నతిపై విజయనగరం నుంచి ఇక్కడకు వచ్చారు. ప్రస్తుతం సాధారణ బది లీల్లో ఇక్కడ నుంచి బదిలీపై విజయనగరం వెళ్లనున్నారు. ఆయన స్థానంలో ఎవరు వస్తారో వేచి చూడాలి.



## జ్వర పీడితులూ..వైద్య సాయం పొందండి

నరసన్నపేట, సెప్టెంబర్ 23(వార్త): జ్వరాలతో బాధపడుతున్న వారు తమ వివరాలను అందజేసి సంబంధిత వైద్య ఆరోగ్య కేంద్రంలో వైద్య సహాయం పొందాలని హెల్త్ సూపర్‌వైజర్ ధనుంజయరావు, పద్మరాజు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఇంటింటా సర్వే చేపట్టారు. అనుమాన జ్వర పీడితులను గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించారు. ఎవరికైనా ఒంటి నొప్పులు, తలనొప్పి తదితర లక్షణాలు ఉంటే..వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని వారు కోరారు.



# రైతులకు మాట ఇచ్చా..నెరవేర్చా..!

- సాగునీరు అందించాం
- ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస, సెప్టెంబర్ 23(వార్త): ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించానని ఎమ్మెల్యే శిరీష అన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డు పురుషోత్తపురంలో సోమవారం మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. మున్సిపాలిటీలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో భూ కబ్జాలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వజ్రపుకొత్తూరు వరకు శివారు భూములకు వంశధార నీరు అందించామన్నారు. గత ప్రభుత్వంలో వంశధార నీరు ఇవ్వలేక పోయారని విమర్శించారు. మాజీ మంత్రి అప్పలరాజు.. వ్యాపారులను ఇబ్బందులు పెట్టి, రోడ్డు విస్తరణ పనుల్లో ఇష్టానుసారంగా వసూలు చేశారని ఆరోపించారు. ప్రస్తుతం పలాస ప్రాంతం ప్రశాంతంగా ఉందన్నారు. హుదూద్ ఇళ్లకు మరమ్మతులు చేపట్టి, నిజమైన లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, కొరికాన శంకర్, కౌన్సిలర్ సప్ప అమ్మోజీ, బి.నాగరాజు, మల్లా శ్రీనివాసరావు, దడియాల నర్సింహులు, అంబటి కృష్ణమూర్తి, మున్సిపల్ డీఈఈ కనకరాజు, డీటీ లక్ష్మీనారాయణ, ఆర్ఐ నిరంజన్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



నరసన్నపేట, సెప్టెంబర్ 23(వార్త): నరసన్నపేట ఏరియా ఆసుపత్రిలో సోమవారం పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పర్యవేక్షకులు డా. శ్రీనుబాబు తెలిపారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## శివునికి పూజలు

వంగర, సెప్టెంబర్ 23(వార్త): రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన దేవాలయాల్లో ఒకటైన సంగాం సంగమేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం సందర్భంగా భక్తులు పూజలు చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎస్. గణపతిరావు తదితర అర్చకుల ఆధ్వర్యంలో శివునికి ప్రీతికరమైనటువంటి ప్రసాదాలను సమర్పించారు. మూడు నదులు కలిసే త్రివేణి సంగమంలో భక్తులు స్నానాలు ఆచరించి, శివునికి పూజలు జరిపారు. అనంతరం ప్రసాదాలను భక్తులు స్వీకరించారు.



## అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు బాగెంపేట యువకుడు



వంగర, సెప్టెంబర్ 23(వార్త): వంగర మండలంలోని బాగెంపేట గ్రామానికి చెందిన యువకుడు వేపల పవన్‌కుమార్ అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈయన ప్రస్తుతం జార్ఖండ్, రాంచీల్లో జరిగిన వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నాడు. ఆ పోటీల్లో ప్రతిభ చూపడంతో అంతర్జాతీయ పోటీలకు ఎంపిక చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్‌ను బాగెంపేట మాజీ సర్పంచ్ రెడ్డి గోపాల్‌నాయుడు, రెడ్డి మురళి, ఆ గ్రామ పెద్దలు, ప్రజలు అభినందించారు. ఎక్కడో ఒక మారుమూల గ్రామంలో పుట్టి అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికవ్వడం తమ గ్రామానికి దక్కిన అదృష్టమని గోపాల్‌నాయుడు అన్నారు.

# అక్రమార్కులపై చర్యలు తీసుకోండి



కొత్తూరు, సెప్టెంబర్ 23(వార్త): భూముల రీసర్వేలో కొత్తూరు మండలంలోని కర్లెమ్మ గ్రామ [redacted]లో అక్రమాలకు పాల్పడిన డీటీ, [redacted] యంత్రాంగంపై సమగ్రమైన దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాద్, రైతులు కోరారు. సోమవారం వారు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తమ భూమిలో వేరొకరికి ఈ పంట నమోదు చేయడం, సంబంధం లేని వ్యక్తులకు రీసర్వేలో ఎల్‌పీఎం నెంబర్లలో జాయింట్ రైతులు పేర్లు నమోదు చేశారని ఆరోపించారు. సుమారు 200 నుంచి 300 మంది రైతులకు చెందిన భూ విస్తీర్ణాలను కర్లెమ్మ సచివాలయ సర్వేయర్ గిరిరాజు రీ సర్వేలో తారుమారు చేశాడని ఫిర్యాదు చేశారు. ఈ సమస్య సృష్టించిన గ్రామ సర్వేయర్ గిరిరాజు, రీ సర్వే డీటీపై .. తహసీల్దార్‌పై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వారికి కొమ్ముకాస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా కర్లెమ్మ రెవెన్యూ పరిధిలో సమగ్ర విచారణ జరిపి రీ సర్వేలో జరిగిన తప్పిదాలను సరిచేసి, తమకు న్యాయం చేయాలని కోరారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## శ్రీకాకుళం

## గొట్టిపల్లి సమస్యలను తీర్చరూ..

నరసన్నపేట, సెప్టెంబర్ 23(వార్త): నరసన్నపేట మండ లం గొట్టిపల్లి గ్రామపంచాయతీ సమస్యలపై అధికారులు, పాలకులు దృష్టి సారించాలని ఆ గ్రామస్థులు కోరారు. సోమ వారం వారు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని కలిసి సమస్యలను వివరించారు. పంచాయతీలో రహదారి, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పాడైపోయిందని వాపోయారు. తాగునీరు కొళాయిల ద్వారా అందుబాటులో లేదని, వీధుల్లో విద్యుత్ దీపాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. వీటికి పరిష్కరిస్తానని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# లడ్డు కల్తీ నిందితులను కఠినంగా శిక్షించాలి

**● జన సైనికుల డిమాండ్ ● పవన్‌కల్యాణ్‌కు మద్దతుగా ఊరూరా ప్రాయశ్చిత దీక్షలు ● ఆలయాల్లో పూజలు**

పాతపట్నం, సెప్టెంబర్ 23(వార్త): ఎంతో పవిత్రమైన వేంకటేశ్వర స్వామి లడ్డులో జంతువుల కొవ్వు కలపడం నీచమైన చర్య అని పాతపట్నం జన సైనికులు మండిపడ్డారు. జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా సోమవారం జన సైనికులు స్థానిక రాములవారి గుడిలో ప్రత్యేక పూజలు చేసి మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నక్క క్రాంతికుమార్, తలగాపు నవీన్, అప్పారెడ్డి, వెంకటలక్ష్మి, గోరుశెట్టి రాంబాబు, గుడ్ల సర్వేశ్వరరావు, గేదెల గోవింద్, శ్రీకాంత్, హరీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మెళియాపుట్టి, సెప్టెంబర్ 23 (వార్త): తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదం తయారీలో కల్తీనెయ్యిని ఉపయోగించి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేయడం హేయమైన చర్యని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వేంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలకు భంగం కల్పించిన వారిపై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు నాయకులు ముక్తకంఠంతో కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా జనసేన పార్టీ నాయకులు మెళియాపుట్టిలోని రాధాగోవిందస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను సోమవారం నిర్వహించారు. టీటీడీ కల్తీ నెయ్యి ఉపయోగించి లడ్డూల తయారీకి కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో దుక్క బాలరాజు, ఈశ్వరరెడ్డి, తిరునగరి ప్రసాద్, సవలాపురం చంటి, చింతల ప్రశాంత్, రాకేష్, డోలా క్రాంతి కుమార్, శ్రీను, అజయ్ కుమార్, మధుసూదనరావు, యువకులు తదితరులు పాల్గొన్నారు.







గార, సెప్టెంబర్ 23(వార్త): భవిష్యత్‌పై ప్రజలకు భరోసా ఏర్పడేలా ప్రభుత్వం పని చేస్తోంది, పేదల ఇళ్లల్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, శ్రీకాకుళం శాసనసభ్యుడు గొండు శంకర్ అన్నారు. సోమవారం బలరాంపురంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్న ఇది మంచి ప్రభుత్వమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజలతో అనిపించుకుంటోందన్నారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ఆరు హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామన్నారు. అలాగే పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

పోలాకి, సెప్టెంబర్ 23(వార్త): రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. గొల్లలవలస గ్రామంలో సోమవారం జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ 100 రోజుల పాలనలో సీఎం చంద్రబాబు చేపట్టిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలతో "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుందన్నారు.

అవ్వ, తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాది మంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్య త్తుకు "మెగా డీఎస్సీ", ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి అనేక కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. అనంతరం గ్రామ సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు.

కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి రోణంకి కృష్ణన్నాయుడు, పంచిరెడ్డి సింహాచలం, పంగ సత్యం, సూరపు నాని, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, తహసీల్దార్, ఎంపీడీవో, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ మాజీ సభ్యులు, కూటమి నాయకులు, కార్య కర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

నరసన్నపేట, సెప్టెంబర్ 23(వార్త): నరసన్నపేట మండలం గోపాలపెంట పంచాయతీలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదేశాల మేరకు ఇంటింటా' ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించామని టీడీపీ నాయకులు తెలిపారు. సోమవారం వారు ఇంటింటా పత్రాలను అందజేశారు. 100 రోజుల్లో సరికొత్త మంచి పరిపాలన ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సారవకోట, సెప్టెంబర్ 23(వార్త): సారవకోట మండలం వడ్డీనవలసలో సోమవారం కూటమి నాయకులు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 100 రోజులలో చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రానున్న రోజులలో మరిన్ని కార్యక్రమాలు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆంజనేయ ప్రసాద్, సత్యనారాయణ, బాల పాల్గొన్నారు.





జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం




# 17వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 23, (వార్త): మున్సిపాలిటీ పరిధి 17వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి జన్నెల సంతోష్ యాదవ్,సచివాలయం సెక్రటరీ ప్రియాంక, శ్యాం, తడక వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.మాజీ ఎంపీపీ దక్కత డిల్లీ రావు కేసుపురం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది సెక్రటరీ క్రిష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ ఉమాపతి, ఇంజనీర్ అసిస్టెంట్ విశ్వనాథం, అగ్రికల్చర్ అసిస్టెంట్ భవాని శంకర్, కామేశ్వర రావు,నరేంద్ర రెడ్డి,పురుషోత్తం, భీమరాజు, శ్యాంసుందర్, నీలాద్రి, తిమ్మరాజు,తిరుపతి, హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళ కడుపు నుంచి

# ఆరున్నర కిలోల కణితి తొలగింపు



### శస్త్రచికిత్స చేసిన సర్జికల్ ఆంకాలజిస్ట్ సందీప్

సోంపేట, సెప్టెంబర్ 23, (వార్త): ప్రఖ్యాత క్యాన్సర్ వైద్యునిపుణులు త్రినేత్ర , జేమ్స్ ఆసుపత్రి సర్జికల్ అంకాలజిస్ట్, బమ్మిడి సందీప్ శస్త్రచికిత్స చేసి ఓ మహిళ గర్భం నుంచి ఆరున్నర కిలోల బరువున్న కనణితిని తొలగించారు. సోంపేట మండలం మత్స్యకార గ్రామానికి చెందిన ఓ 67 ఏళ్ల మహిళ కడుపులో పెరిగిన ఈ కణితిని గుర్తించిన స్థానిక వైద్యులు ,జెమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేసారు. ఈ అరుదైన ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసేందుకు ఆయనతోపాటు ఆసుపత్రికి చెందిన మరి కొంతమంది వైద్యులు రెండు గంటలపాటు సహకరించారని ఆయన తెలిపారు. ప్రస్తుతం మహిళల్లో అధిక శాతం గర్భాశయ క్యాన్సర్ కు గురవుతున్నారని, వయసుతో సంబంధం లేకుండా ఇది సోకడం ఆందోళన కలిగిస్తుందని, మారుతున్న లైఫ్ స్టైల్, వల్ల అండాశయంలో ఇది పెరుగుతుందని వైద్య పరిభాషలో దీన్ని ఓవారియన్ క్యాన్సర్ అంటారని ఆయన పేర్కొన్నారు. అండాశయంలో ఎండోమెంటల్ పొర థిక్ గా ఉండటం వలన ఈ వ్యాధి లక్షణాలు బరువుగా ఉన్న మహిళలకు చివరిదాకా బయటపడవని, బయాప్సీ ,ఇతరత్రా ఎక్స్ రేలు వల్ల దీన్ని నిర్ధారించ వచ్చని చెబుతూ గర్భసంచి నుంచి వేరే భాగాలకు చేరక మునుపే ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసామని, ప్రస్తుతం ఆ మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఆసుపత్రి నుంచి సోమవారం డిశ్చార్జి చేసామని, భవిష్యత్ లో మళ్ళీ ఈ వ్యాధి సోకకుండా అన్నిరకాల జాగ్రత్తగలు తీసుకున్నట్లు ఆయన అన్నారు. తక్కువ ఖర్చుతో ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసినందుకు పేషెంట్ కుటుంబ సభ్యులు, వైద్యులు సందీప్‌ను అభినందించారు.

## జగన్ ప్రభుత్వం హిందువుల

# మనోభావాలను దెబ్బతీసింది

### - నియోజకవర్గం ఇన్ఛార్జ్ పేడాడ ధ్వజం



ఆమదాలవలస, సెప్టెంబర్ 23, (వార్త): తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్న సందర్భంగా శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్‌రావు, జిల్లా నాయకులు డా.దానేటి శ్రీధర్ జనసేన శ్రేణులతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సంఘీభావ దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా, ఎంతో పవిత్రమైన శ్రీవారి లడ్డూను సైతం జంతువుల కొవ్వుతో తయారైన నాసిరకమైన కల్తీ నెయ్యితో లడ్డూను తయారు చేస్తూ దేశవ్యాప్తంగా శ్రీవారి భక్తులను ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి గల కారకలను ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేసి దోషులను శిక్షించి టీటీడీను ప్రక్షాళన చేయాలని కోరారు. ఈ ఘటన నేపథ్యంలో పవన్ కళ్యాణ్ చేపడుతున్న ఈ దీక్షకు మద్దతుగా రాష్ట్రంలోని నలుమూలల ప్రజలందరూ పార్టీలకతీతంగా స్థానిక దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూపతి అర్జున్ మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, ఎలకల రమణ, మరియు నాయకులు యూపీ రాజు, కీర్తి సుశీల తదితరులు పాల్గొన్నారు.

# మాజీ స్పీకరు తమ్మినేనితో ధర్మాన భేటీ

ఆమదాలవలస, సెప్టెంబర్ 23 (వార్త): శ్రీకాకుళం పార్లమెంటరీ పరిశీలకులుగా వైయస్సార్సీపి పార్టీ తరుపున మాజీ స్పీకర్, సీనియర్ నాయకులు తమ్మినేని సీతారాంను ఇటీవల పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఉత్తరాంధ్ర జిల్లాలోని అత్యంత సీనియర్ నాయకుడిగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న తమ్మినేని సీతారాం ను, మాజీ డిప్యూటీ సీఎం మరియు వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులుగా మళ్ళీ పగ్గాలు చేపట్టిన ధర్మాన కృష్ణ దాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు సోమవారం ఆముదాలవలసలో తమ్మినేని నివాసంలో మాజీ స్పీకర్ సీతారాం ను,కృష్ణదాస్ స్వయంగా కలిసి,అభినందనలు తెలియజేశారు. రానున్న నాలుగున్నర ఏళ్లలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా సమిష్టిగా ఐక్యతతో పని చేద్దామని కృష్ణదాస్ కోరారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను,ప్రజల్లో ఎండగడుతూ పార్టీ ప్రజాపక్షంగా ఉండేలా పోరాటాలు కొనసాగిద్దామని తమ్మినేని సీతారాం అన్నారు. శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ తరపున తమ్మినేని సేవలు చరిత్ర సృష్టించటం ఖాయమన్నారు. ఈ



కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట ఎంపీపీ అరంగి మురళి, నరసన్నపేట మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి, పొందర కుల అధ్యక్షులు ఆర్ అప్పన్న తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛత హి సేవ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సిరిపురం

పాతపట్నం, సెప్టెంబర్ 23, (వార్త): పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో గల ప్రభుత్వాసుపత్రి లో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన పాతపట్నం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు. 60 ఏళ్ల పైబడిన మహిళలు, వృద్ధులకు వైద్య శిబిరంలో అనేక రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు చేయించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సిరిపురం తేజేశ్వరరావు తో పాటు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు తాడేలా భూపతి, బాబురావు వెంకటరమణ సోమేశ్వరరావు ఐదు మండలాల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ట్రేడ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వజ్జ కృష్ణ



సోంపేట, సెప్టెంబర్ 23, (వార్త): సోంపేట ట్రేడ్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వజ్జ కృష్ణను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సోమవారం సోంపేటలో పలువురు ప్రముఖ వైద్యుల సమక్షంలో ట్రేడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడుగా వజ్జ కృష్ణారావు సెక్రెటరీగా సురేష్ ట్రెజరర్ శ్రీనివాసరావు లను ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో వి.ప్రభాకర్‌రావు అధ్యక్షుడుగా వ్యవహ రించారు. 50 సంవత్సరాల నుండి డ్రగ్ రేట్‌లో ఉండి రిటైర్మెంట్ తీసుకున్న సిందిరి కృష్ణారావుకు పాండవ రిషికేశ్రావుకు వైద్య ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ పైడిశెట్టి రమేష్ కుమార్, డాక్టర్ పెద్దింటి దుర్యోధన, డాక్టర్ తుంగాన వెంకటేశ్వరరావు, డాక్టర్ మంచు ప్రదీప్‌తోపాటుగా ట్రేడ్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు.

# అభివృద్ధిపై ఇంటింటికి అవగాహన


మెలియపుట్టి సెప్టెంబర్ 23 (వార్త): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రజాపాలన 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్నికి సంబంధించి కూటమికి చెందిన నాయకులు ఇంటింటికి వెళ్లి పాలనపై ప్రజల వద్దకు వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. దీంట్లో భాగంగానే సోమవారం నాడు మండలంలో గల వసుంధర గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం, వంద రోజుల పాలన పై ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు, ఇతరత్రాభివృద్ధి తదితర అంశాలపై కరపత్రాలు పంపిణీ చేసి, చేసిన అభివృద్ధిని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి సలాన శ్రావణ్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు బొచ్చు లక్ష్మణరావు, ఆళ్ల శంకర్రావు, సలాన చందనం, జానం సురేష్, ఆల దేవేంద్ర, సలాన రాజు, సలాన మనోజ్, బొచ్చు ప్రవీణ్, రుద్రపంక్తి వెంకటేష్, కూటమి నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# సిఎం సహాయ నిధికి రూ.50 లక్షల చెక్కును అందజేసిన మాజీ మంత్రి కోండ్రు

వంగర, సెప్టెంబర్ 23 (వార్త): విజయవాడ వరద బాధితుల సహాయం కోసం రాజాం నియోజకవర్గం తరపున 50 లక్షలు రూపాయలు చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజయవాడలో రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ అందజేశారు. ఆయనతో పాటు వంగర, రాజాం, సంతకవిటి, రేగిడి మండలాలకు చెందిన పార్టీ వ్యక్తులు పాల్గొన్నారు.



## నిర్వాసితుల ముసుగులో మోసాలపై కలెక్టర్‌కి వినతి



కొత్తూరు, సెప్టెంబర్ 23 (వార్త): మండలంలోని మెట్టూరు బిట్ -1 పంచాయతీలో కొంతమంది వ్యక్తులు వంశధార నిర్వాసితుల ముసుగులో పలు అక్రమాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి బుర్లే శ్రీనివాసరావు సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రాన్ని అందించడం జరిగింది. నిర్వాసితులకు అప్పట్లో ఇచ్చినా నివాస స్థలాలు తీసుకుని మరల డబల్ ఇల్లు పట్టాలు తీసుకుని ఇంకా వారే ప్రభుత్వం ఇచ్చే స్థలం బదులు 4,47,000 అక్రమంగా ప్రభుత్వం దగ్గర డబ్బులు తీసుకోవడం జరిగింది. పంచాయతీలో ఉన్న(బర్రిపేట గ్రామంలో ఉన్న నాయకులు) గ్రామంలో ఉన్న పేద ప్రజలకు రావలసిన పరిహారాలు రాకుండా వీరు అక్రమంగా తీసుకోవడం జరిగింది. అలాగే ఆర్అండ్ ఆర్ లేఔట్‌లో ఉన్న 367 ఏ నుండి 363 ఏ వరకు నిర్మించిన రోడ్డును ఆక్రమించుకోవడం జరిగింది. పక్క ఉన్న రిజర్వ్ స్థలాలు కూడా వదలకుండా ఆక్రమణకు గురైందని, కాబట్టి వీటిపై ఫిర్యాదు చేసి సమగ్ర దర్యాప్తు చేయవలసిందిగా కలెక్టర్‌ని కోరారు. కలెక్టర్ వెంటనే స్పందించి టెక్కలి ఆర్డీఓతో, కొత్తూరు మండలం తహశీల్దార్‌తో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడి వెంటనే దర్యాప్తు చేసి ఆక్రమణదారులపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు.

## నేడు సర్వసభ్య సమావేశం

కంచిలి, సెప్టెంబర్ 23 (వార్త ) : కంచిలి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం మంగళవారం నిర్వహిస్తున్నట్టు స్థానిక మండల పరిషత్ అధికారి నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవ్వాలని కోరారు. ప్రజా సమస్యలపై పరిష్కరించేందుకు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## కంచమ్మ తల్లి రహదారి క్లీనింగ్



కంచిలి, సెప్టెంబర్ 23 (వార్త): ఎంతో ప్రాచుర్యాన్ని పొందిన గ్రామ ఇలవేల్పు కంచమ్మ తల్లి ఆలయానికి వెళ్లే రహదారికి ఇరువైపులా క్లీనింగ్ సోమవారం చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా అపరిశుభ్ర పరిస్థితి నెలకొంది. దీంతో నూతనంగా ఏర్పాటు అయిన కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి గుడికి వెళ్లే రహదారి పరిసరాలను శుభ్రం చేశారు. మరి కొద్ది రోజుల్లో దసరా సమీపిస్తుండడం... భక్తులు తాకిడి వేలాదిమందిగా ఉండనున్న నేపథ్యంలో దేవాలయానికి వెళ్లే రహదారి క్లీన్ చేసినట్టు ప్రతినిధులు తెలిపారు.

## సిక్కోలు జిల్లా వాసులకు అరుదైన అవకాశం





సారవకోట, సెప్టెంబరు 23 (వార్త) : శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం బుడితి గ్రామంలో కంచు, ఇత్తడి వస్తువులు తయారీ చేయడంలో ఇక్కడి కార్మికులు చాలా పేరుపొందారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన కింతాడ అప్పారావు, ఆయన కుమారుడు బుజ్జికి అరుదైన అవకాశం వచ్చింది. ఆంధ్రరాష్ట్ర చిహ్నంలోని పూర్ణ ఘటాన్ని సుమారు 40 రోజులు శ్రమించి 12 కేజీల ఇత్తడితో తయారు చేశారు. కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు.

## గంజాయితో యువకుడు అరెస్ట్

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 23 (వార్త): ఒడిశా నుండి గంజాయి తరలిస్తున్న యువకుడుని పట్టణ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సిఐ ఎం.చిన్నం నాయుడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గంజాం జిల్లా పొలాసర తాలూక ఖండూర్ గ్రామానికి చెందిన శంకర్ సాహు (27) అనే యువకుడు 10.470 కిలోల గంజాయి తరలిస్తూ రత్తకన్న ఎల్ సి గేటు వద్ద అరెస్ట్ చేసినట్లు చెప్పారు. గుంటూరు లో టైల్స్ పని చేస్తూ గంజాయి రవాణా చేస్తునట్లు చెప్పారు సమావేశంలో టౌన్ ఎస్ ఐ చిన్నం నాయుడు పాల్గొన్నారు.




# వంద రోజుల్లో ప్రజలకు సంతృప్తికర పాలన

### - ఎమ్మెల్యే కూన రవికుమార్



బూర్జ, సెప్టెంబర్ 23 (వార్త): 100 రోజుల్లోనే రాష్ట్ర ప్రజలకు సంతృప్తికరమైన పాలన అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని అల్లెన గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలుగుదేశం, జనసేన బిజెపి నాయకులతో ఆయన గ్రామంలో ఇంటింటా పర్యటించి వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాన్ని, అభివృద్ధిని గూర్చి ప్రజలకు వివరించారు. ఇంటింటా వంద రోజులు పాలనపై కరపత్రాలు పంపిణీ చేసి, స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి పాలనలో అన్ని రంగాలకు చెందిన ప్రజలు దుర్భరమైన జీవితాన్ని అనుభవించి నరకాన్ని చూసారని తద్వారా విసుగు చెంది పనిచేసే మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అన్నారు. వారి రుణం తీర్చుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారన్నారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్య లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, పేదవారి ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసామన్నారు. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్న ఇది మంచి ప్రభుత్వమన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం అందించేందుకు 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రి పగలు అనే తారతమ్యం లేకుండా నిద్రా హారాలకు దూరమై నిరంతరం వరద బాధితులకు సేవలందించడం ప్రశంసనీయమన్నారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమాభివృద్ధి పథంలోకి తీసుకువెళుతున్నారని పేర్కొన్నారు. అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!' అని ప్రజలతో అనిపించు కుంటోందన్నారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన 6 హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అన్నారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడం జరిగిందని అన్నారు. స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అని రవికుమార్ తెలిపారు. పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డును కూడా స్వార్థంతో వ్యాపారం చేసుకున్న దౌర్భాగ్యమైన జగన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని ఇంతవరకు చూడలేదని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పొలం పిలుస్తోంది పోస్టర్లు ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వావిలాపల్లి రాంజీ, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనేపు రామకృష్ణ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, టిడిపి నాయకులు పైడి సత్య ప్రసాద్, హనుమంతు గోపి, పిల్లా కన్నమ నాయుడు,నునగొప్పల వాసుదేవరావు, సైరిగాపు ఆనందరావు, వారడ రాంబాబు, ఎంపీడీవో కురిటి శ్రీనివాసరావు, తాసిల్దార్ జే ఈశ్వరమ్మ, వ్యవసాయ శాఖ ఏడి బొడ్డేపల్లి రాజగోపాల్ రావు, ఏవో శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పి.వో. గీత, తెలుగుదేశం, జనసేన పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాతపట్నంలో ఇది మంచి ప్రభుత్వం



పాతపట్నం, సెప్టెంబర్ 23 (వార్త): కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా పాతపట్నంలో పలు వీధుల్లో కూటమి నాయకులు సోమవారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ,అభివృద్ధి పథంలోకి తీసుకువెళు తున్నారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి గడిచిన వంద రోజులలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేసి, స్టిక్కర్లు అంటించారు. మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతో ఆకలి తీర్చే 100కు పైగా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను" రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించమన్నారు. వృద్ధులకు అవ్వ తాతలకు పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే... మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే తిరుగులేని చరిత్ర సృష్టించారన్నారు. స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలో గ్రామాభివృద్ధికి, పరిశుభ్రతకు చేయూతనిచ్చే మన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మండల పార్టీ అధ్యక్షుడు పైలా బాబ్జీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు సైలాడా సతీష్, తెదెపా నాయకులు అక్కంద్ర సన్యాసి, ప్రశాంత్ కుమార్ పాడి, ఇప్పిలి సింహాచలం, బుల్లి బాబు గోరుసెట్టి దుర్గారావు, నల్ల హరి, అక్కంద్ర పైడన్న, యడ్ల గోవిందరావు, రాము, చంటి, రాంబాబు, మద్దిలి సంతోష్, పండిత సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార మహోత్సవంలో ఎమ్మెల్యే ఎంజీఆర్



కొత్తూరు, సెప్టెంబరు 23 (వార్త): మండల కేంద్రంలోని కుంచాలపేటలోని సత్యసాయి కళ్యాణమండపంలో సోమవారం పౌష్టికాహార మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాతపట్నం నియోజవర్గ శాసన సభ్యులు మామిడి గోవిందరావు హాజరయ్యారు. కొత్తూరు, హిరమండలం, ఎల్ఎన్ పేట, సెక్టార్ కి సంబంధించిన అంగన్వాడీ కేంద్రాల గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేసి, సీమంతాలు నిర్వహించారు. కార్యకర్తలు ఇంటి వద్ద తయారు చేసి తీసుకొవచ్చిన వివిధ పిండి వంటకాల స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించి వాటి రుచులను చూశారు. అనంతరం వాటిని గర్భిణులకు,బాలింతలకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణులకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందజేస్తే పుట్టిన పిల్లలకు అంగవైకల్యం సంక్రమించందన్నారు. అలాగే గర్భిణీలు ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో ఉంటే తన వంతు సహకారాలు ఉంటాయని తెలియజేశారు. అలాగే పెంట బేబీ ప్రియ కుమార్తెలు కవల పిల్లలైన మోక్షి, మోక్షిత,కు 5,000 /-వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ యు. విమలా కుమారి, బాలల హక్కుల సంరక్షణ సంఘం డైరెక్టర్ కొత్తకోట శ్రీనివాసరావు, డాక్టర్ న్యూరాలజిస్ట్ సునీత గారు, కొత్తూరు, హిరమండలం, ఎల్ ఎన్ పేట, సూపర్వైజర్ శాంతి శ్రీ, సుధారాణి, సరస్వతి, సీనియర్ అసిస్టెంట్ జగన్నాథ్ ,సెక్టార్ పరిధిలో వున్న అంగన్వాడీ కార్యకర్తలు,గర్భిణీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు టొంపల తిరుపతిరావు, ఆగతముడి. అరుణ్, సుధాకర్ కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

## వరద బాధితులకు మాజీ సైనికుల విరాళం

టెక్కలి, సెప్టెంబర్ 23 (వార్త): టెక్కలి మాజీ సైనికుల అసోసియేషన్ సభ్యులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం 55,851/-లను రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి అందించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడిన మాజీ సైనికులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.



# తప్పుడు పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి



బూర్జ, సెప్టెంబర్ 23 (వార్త): బూర్జ మండలం కాలపర్తి పంచాయితీ పరిధిలో గల సర్వే నెంబరు 452-1,2,3,4 షుమారుగా 2.64 సెంట్లు తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమణ చేయాలనీ చూస్తున్న ఆధిపత్య కూలనికి చెందిన గండెం సౌభాగ్యవతి ఆమె భర్త నరసింహమూర్తి , తమ్మినేని చక్రధర్, తమ్మినేని లోకనాథం, తమ్మినేని వెంకటరమణ వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా దళిత సంఘాల జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆమదాలవలస వారు ఇచ్చిన ఆర్డర్ తక్షణమే అమలు చేయాలన్నారు. ఎటువంటి భూమీ లేని కాలపర్తి గ్రామానికి చెందిన ఎస్సీ మాల కులస్తులకు ఆ భూమిని ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతి ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం కాలపర్టి పంచాయితీ పరిదిలో గల సర్వే నెంబరు 452-1,23,4, గల సుమారుగా 2.64ఎకరాల భూమిలో తమ్మినే లోకనాథం, తమ్మినేని వెంకటరమణ తమ్మినేని చక్రధర్ మరియు గుతావిల్లి గ్రామానికి చెందిన గండెం సౌభాగ్యవతీ ఆమె భర్త నరసింహమూర్తి తప్పుడు పత్రాలు సృష్టించి భూమిని అక్రమించుకోవాలని చూస్తున్న వారిపై తక్షణమే జిల్లా జాయింట్ కలెక్టర్ చర్యలు తీసుకోవాలని, ఆ భూమిని ఎటువంటి భూమిని నిరుపేదలు దళితులకు ఇళ్లు నిర్మించుకోవడం కోసం కేటాయించాలి జాయింట్ కలెక్టర్‌ని కోరారు. జాయింట్ కలెక్టం స్పందిస్తూ బుర్జా తహసీల్దార్ ఆ భూమికి సంబందించి వివరాలు తెలపాలని అక్కడ ఎటువంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. జిల్లా దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరశన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి డి గణేష్, కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బెలమర ప్రభాకర్, మలమానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనేల అప్పారావు, అంబేద్కర్ యూనివర్సిటీ ఛైర్ సాధన కమిటి కన్వీనర్ తొంపల రమణ, దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి బైరీ ధనరాజ్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు రాకోటి రాంబాబు, కానీ కృష్ణాపని, కొనాడ రాములు, డి.మోహనరావు, పైల లక్ష్ముు, బోనెల సరోజీనమ్మ, కొనడా ఈశ్వరమ్మ, గొట్టపు అప్పమ్మ, రమణ పాల్గొన్నారు.




## ప్రభుత్వ భూమి ఆక్రమణలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 23 (వార్త): సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలు పై జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ జాయింట్ కార్యదర్శి చింతాడ చిన్నారావు సోమవారం పిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన గుడ్ల వైకుంఠరావు, గుడ్ల రాజేష్, గుడ్ల నర్సింహామూర్తి 40 సెంట్లు ప్రభుత్వ భూమి దౌర్జన్యంగా కబ్జా చేసి అనుభవిస్తున్నారని కలెక్టర్ కు వివరించారు. ఇదే కాకుండా గుడ్ల వైకుంఠరావు బంజరు చెరువు లో 90సెంట్లు ఆక్రమించి అనుభవిస్తున్నారన్నారు. గ్రామానికి చెందిన బడా వర్తకులు అయిన పై ముగ్గురు కబ్జా దారులు ఆక్రమించిన స్థలాలలో రైస్ మిల్లు, పెట్రోల్ బంక్, ఎరువుల దుకాణం నడుపుతున్నరన్నారని పిర్యాదు లో పేర్కొన్నారు. ఈ ఆక్రమణలు పై గతంలో రెవిన్యూ అధికారులు లకు పిర్యాదు చేసిన ఫలితం దక్కలేదన్నారు. గతంలో నిరుపేదలు ఉండే ఈ స్థలంలో మళ్ళీ రీ సర్వే జరిపి ఆక్రమణ దారులపై చర్యలు తీసికొని ఆ స్థలాల ను పేదలకు పంచి పెట్టాలని చిన్నారావు పిర్యాదులో కోరారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

## జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



శ్రీకాకుళం, సెప్టెంబర్ 23 (వార్త): ప్రజా పిర్యాదు నమోదు,పరిష్కార వేదిక, మీకోసం కార్యక్రమంలో ప్రజలు వినతలు ద్వారా తెలిపే ప్రజా సమస్యలను పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చట్ట పరిధిలో పూర్తి స్థాయిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక “మీకోసం”కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ కే.వీ మహేశ్వర రెడ్డి 85 పిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి,ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు సమస్యలను ఎస్పీ ముందు బాధితలు విన్నవించుకోగా,ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ కాల్ ద్వారా మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.“మీకోసం” ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు.



### జిల్లా ఎస్పీ ప్రజా సమస్యల స్వీకరణ,పరిష్కార వేదిక కార్యక్రమానికి విశేష స్పందన



శ్రీకాకుళం జిల్లా ఎస్పీగా కె.వి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించే ఫిర్యాదుల పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చట్ట పరిధిలో త్వరితగతిన విచారణ జరిపి బాధితులు న్యాయం చేకూర్చిలా చర్యలు చేపట్టడంతో సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి అత్యధికంగా 85 అర్జీలను ప్రజలు నుండి జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి స్వీకరించారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించండి



మెళియాపుట్టి సెప్టెంబర్ 23 (వార్త): ఉపాధిహామీ పథకం ద్వారా జరగనున్న పనులలో ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలు పాటించాలని నాణ్యత ప్రమాణాలధికారి సతీష్ బాబు అన్నారు. మండల కేంద్రంలో గల ఉపాధిహామీ కార్యాలయంలో సోమవారం సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెటీరియల్ కాంపోనెంట్, జరగనున్న భవన నిర్మాణాలలో ఎక్కడ నాణ్యత ప్రమాణాలు లోపించకుండా పనులు జరిగేలా ప్రతి ఒక్కరు చూడాలన్నారు. గ్రామలలో అవసరమైన అన్ని పనులు గుర్తించాలని, వాటికి అంచనాలు తయారుచేసి పనులను మొదలు పెట్టే విధంగా సిబ్బంది దృష్టిసారించాలన్నారు. అలాగే హార్టికల్చర్ ద్వారా మొక్కలను సంరక్షించేలా రైతులకు సూచనలు చేయాలని, గృహ నిర్మాణలు చేపట్టిన వారికి ఉపాధిలో 90 రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆయనతో పాటు ఎపివో రవి, ఈసి ఆదినారాయణ రెడ్డి, సాంకేతిక, క్షేత్ర సహాయకులు, సిబ్బంది తదితరులున్నారు.

# చదువుతోపాటు క్రీడలు అవసరం

## స్కూల్ గేమ్స్ అండర్ 14,17,19 విభాగాలలో తైక్వాండో, ఫెన్సింగ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభం



శ్రీకాకుళం స్పోర్ట్స్, సెప్టెంబర్ 23 (వార్త): విద్యార్థిని,విద్యార్థులకి చదువుతో పాటు క్రీడలు అవసరమని జిల్లా పి.డి,పి.ఇ.టిల సంఘ అధ్యక్షుడు ఎం.వి.రమణ,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బి.వి.రమణలు పేర్కొన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలియజేసారు. ప్రతి ఒక్కరు క్రీడలలో రాణించేందుకు ముందుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రోత్సాహన్నిస్తుందన్నారు. శ్రీకాకుళంలోని టౌన్ హాల్ వేదికగా సోమవారం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో,ఫెన్సింగ్ పోటీల ప్రారంభోత్సవంలో వారు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి తెక్వాండో,ఫెన్సింగ్ పోటీలను స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బి.వి.రమణ, జిల్లా పిడి,పిఇటిల అసోయేషన్ అధ్యక్షుడు ఎం.వి.రమణ,ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను తదితరులు కలిసి ప్రారంభించారు. అండర్ 14,17,19 విభాగాలలో ఈ పోటీలను వేర్వేరుగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.వి.రమణ,బి.విరమణలు మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో అన్ని క్రీడలకు సంబందించిన జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభా పాఠవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. శిక్షకులు,పి.డి,పి.ఇ.టిల వద్ద క్రీడాకారులు



మెలకువలను నేర్చుకుని రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను మాట్లాడుతూ జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ తైక్వాండో ,ఫెన్సింగ్ పోటీలకి ఎంపికైన క్రీడాకారులు అక్కడ సత్తా చాటి విజేతలుగా నిలవాలన్నారు. ఆ దిశగా తైక్వాండో ,ఫెన్సింగ్ క్రీడలలో క్రీడాకారులు తర్ఫీదు పొంది ప్రతిభా పాఠవాలను రాష్ట్ర స్థాయి పోటీలలో నిరూపించుకోవాలన్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవంలో పిడి,పిఇటిలు డి.భవానీ,డి.యశోద, వై.ధనలక్ష్మీ, బి.పుష్పలత, అనితశ్రీ, ,పి.కృష్ణకుమారి,భాగలక్ష్మీ, పద్మ లతో పాటు తైక్వాండో,ఫెన్సింగ్ కోచ్ లు తైక్వాండో గౌతమ్ ,డి.లక్ష్మణ్ ,టెక్కలి శేఖర్ , తైక్వాండో నవీన్ ,జోగిపాటి వంశీ ,రాహుల్,జగదీష్ , తదితరులంతా కూడా పోటీలను దగ్గరుండి జరిపించారు. తైక్వాండో పోటీలకి న్యాయనిర్ణేతలుగా నేషనల్ రిఫరీలు బాలాజీ,జాస్మిన్ వ్యవహరించగా ఫెన్సింగ్ పోటీలకి ఎన్ఐఎస్ కోచ్ జోగిపాటి వంశీ వ్యవహరించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తైక్వాండో ,ఫెన్సింగ్ పోటీలను నిర్వహించారు.

# అన్నదానం మహాదానం

## - ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు

## - తోటపాలెంలో 2000 మందికి ఘనంగా అన్నదానం



ఎచ్చెర్ల, సెప్టెంబర్ 23 (వార్త): అన్నదానం మహాదానం అని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తోటపాలెంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జనం అనంతరం సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలబడుతుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తులతో జరుపుకుంటూ లోక రక్షణ కోసం పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకున్నారు. గ్రామాల్లోని యువత కలిసికట్టుగా ఉంటూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం చేయడం ద్వారా ఆకలి తీర్చుకున్న భక్తులు ఎంతో సంతృప్తి చెందుతారని తెలిపారు. అందుకే గత కొన్నేళుగా ఎచ్చెర్ల, శ్రీకాకుళం నగరంలోని అనేక ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం తనకు ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. హిందూ ధర్మంలో ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పూజ లేదని భావిస్తారని చెప్పారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 4000మంది గ్రామస్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# మార్కెట్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

## మంత్రి అచ్చెన్నాయుడు







టెక్కలి, సెప్టెంబర్ 23 (వార్త): మార్కెట్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి మేజర్ గ్రామ పంచాయితీ చిన బజారులో రూ.40 లక్షలతో నిర్మించిన కిరాణా, కాయగూరలు, చేపల మార్కెట్ సముదాయాన్ని మంత్రి సోమవారం సాయంత్రం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికి చిన్న బజారు వర్తక వ్యాపార సంఘం పూర్ణకుంభంతో, మేళ తాళాలతో ఘన స్వాగతం పలికింది. మార్కెట్ పునః ప్రారంభానికి మాట ఇచ్చి నిలబెట్టుకున్నారంటూ వారంతా మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి నూతనంగా నిర్మించిన బజారు ప్రాంగణంలో కలియ తిరుగుతూ అన్ని దుకాణాలను దగ్గరుండి పరిశీలించారు. వాటి నాణ్యత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు పాత చేపల మార్కెట్ ను 15 రోజులపాటు. తాత్కాలికంగా పక్కనే ఏర్పాటు చేస్తామని అనంతరం ఆ పాత మార్కెటీ కు కూడా టైల్స్ వేసి, మరుగు నీటి కాలువ నిర్మించి, మంచి నీటి సరఫరా ఏర్పాటు చేసి సుందరంగా పరిశుభ్రతకు చిరునామాగా నిలిచేగా నిర్మిస్తామన్నారు. రెవెన్యూ అసోసియేషన్ కి చెందిన 20 సెంట్ల స్థలాన్ని సేకరించి, ప్రత్యామ్నాయంగా వారికి మరో చోట స్థలాన్ని కేటాయించి అక్కడే నూతన మార్కెట్ నిర్మించాలని రోడ్డుపై ఉన్న చిన్నపాటి దుకాణాలను కొత్త మార్కెట్ కు పూర్తిగా తరలించాలని ఆదేశించారు. మార్కెట్ వీధి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని, నూతన దుకాణాలను పాత జాబితా ప్రకారం వెంటనే కేటాయించాలని సూచించారు. వర్తకుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సుదర్శన దొర, మండల ప్రత్యేక అధికారి శైలజ, బీసీ కార్పొరేషన్ ఈడీ గెడ్డమ్మ, తహసిల్దార్ దిలీప్ చక్రవర్తి, ఎంపీడీఓ సిహెచ్ లక్ష్మీ బాయి తదితరులు పాల్గొన్నారు.



# వెంకన్న భక్తులకు తీవ్ర మనస్తాపం

- లడ్డూ ప్రసాదం కల్తీ ద్వారా తిరుపతి ప్రసాదం అపవిత్రం
- దోషులను కఠినంగా శిక్షించాలి
- జనసేన నాయకులు దానేటి శ్రీధర్



శ్రీకాకుళం, సెప్టెంబర్ 23 (వార్త): పవిత్రమైన తిరుమల క్షేత్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో లడ్డూ ప్రసాదం కల్తీ ద్వారా అపవిత్రం అయిన నేపథ్యంలో భక్తులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపడుతున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా నగరంలోని పీఎన్ కాలనీలో ఉన్న నారాయణతిరుమల దేవస్థానంలో జనసేన పార్టీ నాయకులు ప్రాయశ్చిత్తం చేసుకున్నారు. ముందుగా వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమృతతుల్యంగా... పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదం– గత పాలకుల వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైందన్నారు. జంతు అవశేషాలతో మాలిన్యమైందని, విశృంఖల మనస్కులే ఇటువంటి పాపానికి ఒడిగట్టగలరని అన్నారు. భగవంతుడిపై విశ్వాసం, పాపభీతి లేనివారే ఇటువంటి అకృత్యాలకు ఒడిగడతారుని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం అనే వ్యవస్థలో భాగమైన బోర్డు సభ్యులు, ఉద్యోగులు సైతం అక్కడి తప్పిదాలను కనిపెట్టలేకపోవడం, కనిపెట్టినా నోరు మెదపకపోవడం నాటి రాక్షస పాలకులకు భయపడి మిన్నకుండిపోయారా అనిపిస్తోందని తెలిపారు. వైకుంఠ ధామంగా భావించే తిరుమల పవిత్రతకు, వేదాచారాలకు, ధార్మిక విధులకు కళంకం తెచ్చే విధంగా పెడపోకడలకు పాల్పడిన గత పాలకుల తీరు హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరినీ బాధించిందని వివరించారు. ఇక లడ్డు ప్రసాదం తయారీలో జంతు అవశేషాలు ఉన్న నెయ్యిని వినియోగించారనే విషయం తీవ్ర క్షోభకు గురి చేసిందని, ధర్మాన్ని పునరుద్ధరించుకొనే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, ఆమదాలవలస జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు, జిల్లా ఉపాధ్యక్షులు, మండలాధ్యక్షులు, జనసేన పార్టీ నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

## - విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాధ్ జట్టి

శ్రీకాకుళంక్రైం, సెప్టెంబర్ 23 (వార్త): దీపావళి పండుగ వస్తున్న నేపథ్యంలో బాణసంచా పేలుళ్ళు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎస్పీలను సెప్టెంబరు 23న విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాధ్ జట్టీ ఆదేశించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాధ్ జట్టీ మాట్లాడుతూ గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం విశాఖ రేంజ్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలు జరిపే వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, నిఘా ఏర్పాటుచేయాలన్నారు. బాణసంచా నిల్వలు, విక్రయాలు, తయారీ చేసే అనుమతులు ఉన్న గోడౌన్లు, షాపులు వద్ద భద్రత ప్రమాణాలు, లేనిది రక్షణ చర్యలు చేపడుతున్నది లేనిది పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇతర శాఖల అధికారులతో జాయింట్ తనిఖీలు నిర్వహించాలని, బాణసంచా విక్రయాలు, నిల్వలు, తయారీకి అనుమతులు ఉన్నది లేనిది పరిశీలించాలని, ఇతర రికార్డులను తనిఖీ చేయాలన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయాలు, నిల్వలు, తయారీ చేపట్టే వారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అనధికారంగా బాణసంచా తయారీ, విక్రయాలు, నిల్వలు చేపట్టే వారిని ముందుగా గుర్తించి, మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేటు వద్ద బైండోవరు చేయాలని అధికారులను విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాధ్ జట్టీ ఆదేశించారు.

**బాణసంచా విక్రయాలు, నిల్వలు, తయారీ చేపట్టే వ్యాపారులు పాటించాల్సిన ముఖ్య సూచనలు:**



బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలు చేసే వారి వద్ద తప్పనిసరిగా అనుమతులు కలిగి ఉండాలి.

బాణసంచా గోడౌన్లు, షాపులు, తయారీ కేంద్రాలు నివాస ప్రాంతాలకు నిర్ధిష్ట దూరంలో ఉండాలి.

ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటిని తప్పనిసరిగా పాటించాలి.

దురదృష్టవసాత్తు అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

ప్రతీ దుకాణం వద్ద అగ్ని నిరోధక సిలెండర్లు, తగినంత పొడి ఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో ఉండాలి.

మైనర్లును బాణసంచా నిల్వ, తయారు, విక్రయాలు చేసే కేంద్రాలు వద్ద పనుల్లో వినియోగించ కూడదు.

లైసెన్సు కలిగివ్వు విక్రయదార్లు లైసెన్సు లేని వ్యాపారులకు విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవిస్తే,దానికి లైసెన్సు దారులే బాధ్యత వహించాలన్నారు.

అనుమతి పొందిన దుకాణదారులు అధికారులు సూచించిన సమయం వరకు మాత్రమే విక్రయాలు నిర్వహించాలి.

# పర్యావరణ మేలు కోసం మొక్కలు నాటాలి

## ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస, సెప్టెంబర్ 23 (వార్త): పర్యావరణం మేలుకోసం ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని అలాగే వాతావరణంలో మార్పులు సంభవిస్తున్న తరుణంలో ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పిలుపునిచ్చారు. పలాస ఎర్ర చెరువు గట్టుపై సోమవారం టిడిపి నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అంతకు ముందు పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా మానవాళికి ప్రాణ వాయువు లభిస్తుందన్నారు. పర్యావరణం పరిరక్షణకు ఎంతగానో ఉపయోగ పడుతుందని చెప్పారు. జన్మదినం, పెళ్ళి రోజు, పండుగ రోజుల్లో ప్రతీ ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. నాటిన మొక్కలను తప్పనిసరిగా సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, కొరికాన శంకర్, దడియాల నర్సింహులు, మల్లా శ్రీనివాసరావు అంబటి కృష్ణమూర్తి, కొండే నర్సింహులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక





# వీడియో జర్నలిస్ట్ 'గుణ' మృతి
















శ్రీకాకుళం, సెప్టెంబర్ 23 (వార్త): యువ వీడియా జర్నలిస్ట్ బూరగాన గురునాధరావు (గుణ) సోమవారం ఉదయం 8.30 గంటలకు తీవ్ర అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో మరణించారు. దాదాపు 40 ఏళ్ల వయస్సు గల ఆయనకు భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. వివిధ ఛానెల్స్‌కు వీడియో గ్రాఫర్‌గా పనిచేసి, వివాదరహితంగా జీవించిన అతడు నిరుపేద దళిత కుటుంబానికి చెందినవారు. అతని కుటుంబానికి అన్ని రంగాలకు చెందినవారు అండగా నిలవాలని, ఆయన మరణం పట్ల దిగ్భ్రాంతిని, సంతాపం వ్యక్తం చేస్తూ నల్లి ధర్మారావు, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గుణ మరణ వార్త తెలిసిన వెంటనే ఫ్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెందిన జర్నలిస్టులు ఆసుపత్రిలోని భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్ ఈశ్వరరావు, సామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంవి మల్లేశ్వరరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జగదీష్, చింతాడ అప్పలనాయుడు, ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు కే రామారావు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలు వాసు స్సామ్నా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సింగూరు శ్రీనివాస్, చిన్నారావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎస్ నవచైతన్య, కోశాధికారి చౌదరి సత్యనారాయణ, ఫోటో జర్నలిస్టు సంఘం కన్వీనర్ సాంబశివరావు సంతాపం వ్యక్తం చేశార

## జర్నలిస్టుల ఐక్యవేదిక సంతాపం

సీనియర్ కెమెరామన్ బూరగాన గురునాధరావు ఉరఫ్ గుణ మృతి వార్త విని జర్నలిస్టుల ఫోరం తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. శ్రీకాకుళం నగరంలో ఆదివారంపేటలో ఉన్న గుణ స్వగృహానికి మృతిదేహం రావటంతో జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మీడియా జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ శాసపు జోగినాయుడు అతని కుటుంబానికి పరామర్శించి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిదులు వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు ప్రజా సంఘాలు అన్ని రంగాలకు చెందినవారు గుణ కుటుంబానికి అండగా నిలవాలని నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. గుణ మరణ వార్త తెలిసిన వెంటనే శ్రీకాకుళం నగరంలో ఉన్న ఫ్రింట్, అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలకు చెందిన జర్నలిస్టులు గుణ గృహానికి చేరుకొని భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో జర్నలిస్టుల ఐక్య వేదిక ప్రతినిధులు కొంక్యాన వేణుగోపాల్, డోల శంకర్, జి. శన్ముకరావు, తంగి హేమ సుందరరాజు, వి.రాజేంద్ర నాయుడు, జి. ప్రశాంత్, మేడేపల్లి వెంకట సత్య నారాయణ, కొర్లాన కొండబాబు, సాయిబాబు, ఈశ్వరరావు ఉన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



# పారిశుధ్య కార్మికుల సేవలు కీలకం

*** కార్మికుల కోసం రిమ్స్‌లో ప్రత్యేక శిబిరం * జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ * కార్మికులకు రుణపడి ఉంటాం: ఎమ్మెల్యే గొండు శంకర్ * వ్యక్తిగత శుభ్రత పాటించండి: బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు * కార్మికులకు ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 23 (వార్త):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మి కుల పాత్ర కీలకమని, వారి సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. వారి ఆరో గ్యం కాపాడాల్సిన బాధ్యత మనందరి పై ఉందని తెలిపారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో ఈనెల 17 నుంచి అక్టోబర్1 వరకు పక్షం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తు న్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించే పారిశుధ్య కార్మికులు రోగాల బారిన పడే అవకాశం ఉన్న నేపథ్యంలో వారికి ఈ వైద్య శిబిరం దోహదపడుతుందని చెప్పారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు రుణపడి ఉంటామన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ పరిసరాలతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించడం వల్ల రోగాలు దరిచేరవన్నారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులను పారిశుధ్య కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసీహెచ్ డాక్టర్ కళ్యాణ బాబు, జిల్లా వైద్య అధికారి బొడ్డేపల్లి మీనాక్షి, రిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్, కమిషనర్ ప్రసాద్, మున్సిపల్ హెల్త్ అధికారి సుధీర్, సేవా పక్వాడతో పాటు జిల్లా ప్రముఖ్‌లు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొలివి కరుణాకర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జల రాజు వెంకట్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పేడాడ సూర్యకుమారి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి దుర్గారావు, గాంధీ పాల్గొన్నారు.

## 200 మందికి వైద్య పరీక్షలు

**పోలాకి:** ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన పక్షోత్సవాలలో భాగంగా పోలాకి మెయిన్ రోడ్‌లోని పెద్దవీధిలో గల సాయిబాబా మందిరం వద్ద సోమవారం మెగా వైద్య శిబి రాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని నరసన్న పేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమా మహేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ శిబిరంలో 200 మందికి వైద్య పరీ క్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నరసన్నపేట అసెంబ్లీ కన్వీనర్ గొద్దు భాగ్యలక్ష్మి, కో కన్వీనర్ కరుకోల రామారావు, జిల్లా ఉపాధ్య క్షులు సంపతీరావు తేజేశ్వరరావు, కొనుతుల మణెమ్మ, జనసేనా నరసన్నపేట ఇన్చార్జి బలగ ప్రవీణ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొలివి కరుణాకర్, ఎస్సీ మోర్చ నాయకుడు కూన అన్నయ్య, సీనియర్ నాయకులు ఏపీ మహారాణా, సారవ కోట మండలం అధ్యక్షుడు షణ్ముఖరావు, యువమోర్చా సభ్యులు వరప్రసాద్, రామ కృష్ణ, మల్లేష్ యువ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ రాజు వెంకట్ మహిళా మోర్చా నాయకురాలు భారతి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

